జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 9 | జనవరి | 2026 ♦ పేజీలు : 6



## అశ్వారావుపేట నియోజకవర్గంలో రేపు మంత్రుల పర్యటన



### రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనంలో పాల్గొనున్న తుమ్మల, ఉత్తమ్

**దమ్మపేట, జనవరి. 08, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు , తెలంగాణ భారీ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్ర వారం అశ్వారావుపేట నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.ఈ పర్యటనలో భాగంగా రేపు ఉదయం 11 గంటలకు ఇరువురు మంత్రులు హెలికాప్టర్ ద్వారా అశ్వారావుపేటకు చేరుకోనున్నారు. అనంతరం అక్కడ నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొంటారు. రైతు సమ్మేళనం ప్రారంభానికి ముందు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి స్వప్న ప్రాజెక్టుగా

మిగతా 2 లో...





## పొంగులేటి ఇంట ఆత్మీయ 'మాధురి'యం..!

- స్వరాజ్యమ్మ... శ్యామలమ్మల పర్యవేక్షణలో పసందైన వంటకం..!

**కొత్తగూడెం, జనవరి 8(ప్రజా జ్యోతి):** అధికార హోదా కన్నా ఆత్మీయతకే పెద్దపీట వేస్తోంది తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసం. సంక్రాంతి పండుగ అంటే కేవలం వేడుక మాత్రమే కాదు, తోటి మనుషుల నోరు తీపి చేయడమే అసలైన పండుగ అని చాటుతున్నారు ఆయన సతీమణి మాధురి.

2 లో...







- నియోజకవర్గంలో విస్తృత పర్యటన చేసిన ఎమ్మెల్యే జారె
- ప్రభుత్వ పథకాలు ప్రజల గడపకు చేరాలన్నదే లక్ష్యం : ఎమ్మెల్యే జారె

## అభివృద్ధి - సంక్షేమమే అజెండా

**దమ్మపేట,జనవరి. 08,(ప్రజాజ్యోతి):** అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ బుధవారం అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో విస్తృతంగా పర్యటించారు.పర్యటనలో భాగంగా గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. పేద కుటుంబాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం బాలరాజుగూడెం పంచాయతీ పరిధిలోని దిబ్బగూడెం గ్రామంలో

మిగతా 2 లో...

## గ్రామీణ మహిళల రక్షణకు జెండర్ రిసోర్స్ సెంటర్లు కీలకం

- జి.ఆర్.సి.లపై జిల్లా స్థాయి శిక్షణ కార్య క్రమం లో
- డి.ఆర్.డి.ఓ. విద్యా చందన





**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 8, ప్రజా జ్యోతి :**గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు గృహహింస, లింగ వివక్ష, లైంగిక వేధింపులు, సామాజిక–ఆర్థిక సమస్యలకు గురైనప్పుడు ఎవరిని ఆశ్రయించాలో తెలియక మౌనంగా భరించే పరిస్థితులను మార్చేందుకు జెండర్ రిసోర్స్ సెంటర్లు (జి.ఆర్.సి.) కీలకంగా ఉపయోగపడతాయని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డి.ఆర్.డి.ఓ.) విద్యాచందన తెలిపారు. జి.ఆర్.సి.ల అమలుపై అవగాహన కల్పించేందుకు గురువారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు

మిగతా 2 లో...

## కార్పొరేషన్ ఎన్నికలు జరిగేనా ..?

- రాజకీయ వర్గాలలో ఉత్కంఠ...
- ముందస్తుగా ఎవరి కార్యకర్తలతో వారు సన్నాహక సమావేశాలు





**కొత్తగూడెం, జనవరి 8 (ప్రజాజ్యోతి):** కొత్తగూడెం మున్సిపాలిటీ మూగిసి కార్పొరేషన్ గా మారిన తర్వాత జరగబోతున్న ఎన్నికలకు కోర్టు పరిధిలో అడ్డంకులు తొలగితే తప్ప ఎన్నికలకు ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కొత్తగూడెం(29), పాల్వంచ (27), సుజాతనగర్ (4), డివిజన్లను కలుపు కొని ఇప్పుడు కార్పొరేషన్ మొత్తం 60 డివిజన్లలో ఎలక్షన్ జరుగుతుందా లేదా అనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. మున్సిపాలిటీలో పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది.ఇప్పటికే కొన్ని కార్పొరేషన్ లలో పాలక గడువు పూర్తికావడంతో పరిపాలన ప్రత్యేక అధికారుల చేతుల్లో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు

మిగతా 2 లో...

## కార్పొరేషన్ ఎన్నికలు జరిగేనా ..?

(మొదటి పేజీ తరువాయి... )

సంబంధించిన ప్రకటన ఎప్పుడు వెలువడుతుందన్నది కీలకంగా మారింది.అయితే, వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారు, ఓటర్ల జాబితా సవరణ వంటి అంశాలు ఇంకా పూర్తికాకపోవడం వల్ల ఎన్నికలు ఆలస్యం అయ్యే అవకాశముందని అధికార వర్గాలు సూచిస్తున్నాయి. మరోవైపు, ప్రజాస్వామ్య ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.ఎన్నికలు వాయిదా పడితే స్థానిక సమస్యలపై ప్రజాప్రతినిధుల పాత్ర తగ్గుతుందని, తక్షణమే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని పలు సంఘాలు కోరుతున్నాయి. అదే సమయంలో ప్రభుత్వం మాత్రం అన్ని న్యాయ, పరిపాలనా అంశాలు పూర్తయ్యాకే ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేస్తోంది.మొత్తంగా చూస్తే, కార్పొరేట్ ఎలక్షన్ పై స్పష్టత రావాల్సి ఉంది. ఎన్నికల కమిషన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే వరకు వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది.

## గ్రామీణ మహిళల రక్షణకు జెండర్ రిసోర్స్ సెంటర్లు కీలకం






(మొదటి పేజీ తరువాయి... )

,ఏపియంలు, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను సెర్ఫ్ జెండర్ అడ్వైజర్, ట్రైనర్ జమున నిర్వహించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తొలి దశలో భద్రాచలం, మణుగూరు, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాలకు జెండర్ రిసోర్స్ సెంటర్లు మంజూరయ్యాయని డి.ఆర్.డి.ఓ. తెలిపారు. ఈ సెంటర్ల ద్వారా మహిళలపై జరుగుతున్న హింసకు అడ్డుకట్ట వేయడంతో పాటు, కుటుంబ వేధింపులు, సామాజిక వివక్షను ఎదుర్కొంటున్న మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. మహిళా హక్కులు, సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించడం, మానసిక ఒత్తిడికి గురైన బాధితులకు నిపుణుల ద్వారా కౌన్సిలింగ్ సేవలు అందించడం జరుగుతుందని వివరించారు.ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఓ. విద్యాచందన మాట్లాడుతూ, గ్రామ, మండల సమాఖ్య సంఘాల్లోని సభ్యులతో సామాజిక కార్యాచరణ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో ముగ్గురు, మండల స్థాయిలో ఐదుగురు చొప్పున సభ్యులతో ఈ కమిటీలు ఏర్పాటు చేయబడతాయని చెప్పారు. ఈ కమిటీ సభ్యులకు డీఆర్ డీఏ ఆధ్వర్యంలో జెండర్ రిసోర్స్ సెంటర్ల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు.జెండర్ రిసోర్స్ సెంటర్లలో ప్రతి రోజూ మహిళల సమస్యలను విని పరిష్కార మార్గాలు సూచిస్తారని, ప్రతి గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జీఆర్ సీ కేంద్రాల్లో కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అదేవిధంగా జీఆర్ సీ కేంద్రాల వద్ద ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేసినట్లు చెప్పారు. డ్వాక్రా మహిళలు లింగ వివక్ష, లైంగిక వేధింపులు, సామాజిక, ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్న సందర్భాల్లో ఇక్కడ ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సామాజిక కార్యాచరణ కమిటీ సభ్యులు మహిళల సమస్యలను సానుభూతితో విని అవసరమైన సూచనలు, సలహాలు అందించడంతో పాటు, అర్హులైన మహిళలకు ప్రభుత్వ పథకాలు అందేలా చురుకైన పాత్ర పోషిస్తారని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డి.పి.ఓ. బి. అనూష , జెండర్ ట్రైనర్ జమున , సెర్ఫ్ జెండర్ డి.పి.యం. లింగయ్య గౌడ్ , డిస్ట్రిక్ట్ మిషన్ కో–ఆర్డినేటర్ రూప , మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు, ఏపియంలు , డి.ఆర్.డి.ఏ. హెచ్.డి. విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి–సంక్షేమమే అజెండా






(మొదటి పేజీ తరువాయి... )

నియోజక నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ–ప్రైమరీ పాఠశాలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వసతులు మెరుగుపరచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.తదుపరి పట్వారిగూడెం ప్రధాన సెంటర్ లో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, మౌలిక వసతుల అభివృద్ధితో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. అనంతరం అశ్వారావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించి, యువతను క్రీడల్లో ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన అశ్వారావుపేటకు చెందిన జూజం బంగారురావు కుటుంబానికి, అలాగే దమ్మపేట మండలం రంగవారిగూడెం గ్రామానికి చెందిన తంగెళ్లముడి పోలయ్య కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కులను అందజేశారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అనంతరం దమ్మపేట మండలం అకినేపల్లి పంచాయతీ వెంకటరాజపురం గ్రామంలో నిర్వహించిన విద్యుత్ ప్రజాబాట కార్యక్రమంలో పాల్గొని, విద్యుత్ అధికారులతో కలిసి కరెంట్ సమస్యల పరిష్కారం, మెరుగైన సేవలు, ప్రభుత్వ రాయితీలపై ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.









# పొంగులేటి ఇంట ఆత్మీయ 'మాధురి'యం..!

(మొదటి పేజీ తరువాయి... )

ప్రతీ ఏటా తమను నమ్ముకున్న వారికి రుచికరమైన పిండివంటలు అందించే ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు.

**అమ్మ... అత్తమ్మల పర్యవేక్షణలో.. ఆప్యాయత వడ్డన**

ఈసారి పిండివంటల తయారీలో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. తన అత్తమ్మ స్వరాజ్యమ్మ... అమ్మ శ్యామలమ్మల పర్యవేక్షణలో ఈ వంటలను సిద్ధం చేయిస్తున్నారు. కుటుంబంలోని ఈ ఇద్దరు పెద్దల సమక్షంలో... పాతకాలపు రుచులు ఉట్టిపడేలా వంటశాల సందడిగా మారింది. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చి... మరీ ముఖ్యంగా ఇంట్లోని



పెద్దల మార్గనిర్దేశంలో ఈ వంటకాలు చేయించడం విశేషం.

**ఘుమఘుమలాడే పసందైన రుచులు**

ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ప్రస్తుతం ఓ పెద్ద వంటిల్లులా మారిపోయింది. నేతి అరిసెలు.... ఫ్లవర్ బాదుషాలు... మిక్చర్... నెలవంకలు వంటి నోరూరించే రుచులు అక్కడ సిద్ధమవుతున్నాయి. "మా కోసం నిరంతరం శ్రమించే సిబ్బంది కూడా మా కుటుంబ సభ్యులే" అని మాధురి పేర్కొన్నారు. బయట కొన్న స్వీట్ల కంటే తమ చేతులతో చేసి పెట్టే వంటకాల్లోనే నిజమైన ప్రేమ ఉంటుందని ఆమె నమ్మకం.

**– ఏడాది పొడవునా పంచే అనురాగం**

పొంగులేటి కుటుంబానికి పదిమందితో ప్రేమను పంచుకోవడం ఎప్పటి నుంచో ఉన్న అలవాటు. వేసవిలో ఆవకాయ పచ్చడి... ప్రతీ సంక్రాంతి పండుగ వేళ పిండివంటలు పంపడం ఆ కుటుంబానికి ఒక ఆచారంగా మారిపోయింది. ఎన్ని పనులున్నా... తమను నమ్ముకున్న మనుషులను గౌరవించే ఈ సంస్కృతి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అందరి హృదయాలను హత్తుకుంటోంది.

## అశ్వారావుపేట నియోజకవర్గంలో రేపు మంత్రుల పర్యటన

(మొదటి పేజీ తరువాయి... )

భావిస్తున్న అశ్వారావుపేట అగ్రికల్చర్ వ్యవసాయ కళాశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.అనంతరం రైతు సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ స్టాల్స్ ను, అలాగే వ్యవసాయ సామాగ్రిపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఇరువురు మంత్రులు పరిశీలించనున్నారు.తదుపరి దమ్మపేట మండల పరిధిలోని సీతారామ ప్రాజెక్టు నాలుగో పంపును పరిశీలించిన అనంతరం, జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులు మరియు సీతారామ ప్రాజెక్టు పురోగతిపై సంబంధిత అధికారులతో మంత్రులు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. మంత్రుల పర్యటనతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊపు రానుందని స్థానికులు భావిస్తున్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణ పథకం ప్రారంభం

- ప్రముఖ శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో రైతులకు అవగాహన సదస్సు
- రాష్ట్ర రైతులకు అవసరమైన 2 పథకాలకు వేదిక కానున్న వ్యవసాయ కళాశాల ప్రాంగణం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతాంగం





**అశ్వారావుపేట, జనవరి 08, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని నేడు వ్యవసాయ కళాశాలలో ఆయిల్ఫేడ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా రైతు మేళాలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు ప్రారంభించనున్నారు. రైతు మేళ సందర్భంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖలతోపాటు ఆయిల్ఫేడ్ చెందిన వివిధ రకాల ఉత్పత్తులను 15 స్టాళ్లుగా రైతుల సందర్శనార్థం ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా ఈ రైతు మేళాలో శాస్త్రవేత్తలు ఉత్తమరైతులతో వ్యవసాయం, యాజమాన్య పద్ధతులు, తెగుళ్లు, ప్రకృతి వ్యవసాయం, యాంత్రీకరణ పద్ధతులు, వ్యవసాయంలో ఆధునికత వంటి అనేక అంశాలపై రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్న ఈ పథకంలో జిల్లాలోని 350 మంది రైతులకు 12 రకాలైన రూ. 197 కోట్ల విలువైన వ్యవసాయ యాంత్రీకరణ సామాగ్రిని పంపిణీ చేయనున్నారు. నేడు జరగనున్న రైతు మేళాకు కోసం గురువారం అశ్వరావుపేటకు వచ్చిన జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సుచరిత మాట్లాడుతూ కొనసాగిన యాంత్రీకరణ పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం మరలా రైతుల కోసం ప్రారంభించిందని ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ఈ సంవత్సరం సుమారు 3900 రైతులకు రూ. 110కోట్ల రాయితీని ఇస్తూ రైతులకు అవసరమైన యంత్ర పరికరాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు రైతు మేళా సందర్భంగా శుక్రవారం 350 మంది రైతులకు యాంత్రికరణ పరికరాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

# టెట్ పరీక్షలు ప్రశాంతం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 8, ప్రజా జ్యోతి:** టెట్–2026 పరీక్షల నిర్వహణలో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో నిర్వహించిన టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.ఈ పరీక్షా కేంద్రంలో సెషన్–Iకు మొత్తం 100 మంది అభ్యర్థులు కేటాయించగా, అందులో 87 మంది హాజరై 13 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా సెషన్–IIకు 100 మంది అభ్యర్థులు కేటాయించబడగా, 56 మంది హాజరై 44 మంది గైర్హాజరయ్యారని కలెక్టర్ వివరించారు.రెండు సెషన్లలోనూ పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు, పరీక్షా నియమ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన సర్పంచ్



**బూర్గంపహాడ్,జనవరి 8,(ప్రజా జ్యోతి ):** మండలంలోని సారపాక గ్రామపంచాయతీ 5వ వార్డులోని లబ్ధిదారులకు సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ ఇందిరమ్మ చీరలు గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల ఆర్థిక–సామాజిక అభివృద్ధికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి మహిళకు చేరేలా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,జర్పుల శిరోష ,ముప్పా వెంకటేశ్వర్లు ,వారల వేణు,యూత్ కాంగ్రెస్ నాయకులు బర్మావత్ నాగేశ్వర్ రావు, చందు, ఐకెపి గ్రామ దీపికలు బానోత్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం కుంభ కోణంపై విచారణ







**టేకులపల్లి,జనవరి08,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి జడ్పీ హెచ్ఎస్ స్కూల్లో గురువారం ఎంఈవో జగన్ మధ్యాహ్న భోజనం నిర్వహణపై, స్కావెంజర్ పై విచారణ చేపట్టారు. స్కూల్లో ఉపాధ్యాయురాలు, వంట నిర్వహకురాలు, స్కావెంజర్ ను విచారించి వివరాలను తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని, వంటశాల, స్టోర్ రూమ్ తళాలను హెచ్ఎం వద్దనే ఉంచుకోవాలని తెలిపారు.ప్రతి రోజు నాణ్యమైన భోజనం పెడుతున్నరా లేదా పర్యవేక్షించాలని హెచ్ఎంను ఆదేశించారు. వంటశాలలో దాచిన బియ్యం 117 కేజీలపై పంచానామ నిర్వహించి, స్థానిక డీలర్ గుగులోత్ హేమచందర్ కు అందజేసీ చేసినట్లు ఉన్నతారులను వివరాలను వెల్లడించినట్లు ఆర్ ఐ రత్తయ్య తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం డీవైఎఫ్ఎ జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ, ఎస్ఎఫ్ఎ జిల్లా భయ్య అభిమన్యు మాట్లాడుతూ..... మెనూ ప్రకారం భోజనం అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని తెలిపారు. వంట నిర్వహకురాలిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని బొమ్మనపల్లి జడ్పీ హెచ్ఎస్ స్కూల్ పర్యవేక్షించాలని కోరారు.

# విద్యుత్ అధికారుల ప్రజాబాట



**బూర్గంపహాడ్,జనవరి 8(ప్రజా జ్యోతి ):** మండలంలోని బుడ్డగూడెం గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు గురువారం ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఓ ట్రాన్స్ఫార్మర్ కిందికి ఉండటం గమనించి వెంటనే ఎత్తు పెంచి కొత్త ఎర్త్ ను అమర్చారు.అలాగే ఒరిగిన స్తంభాలను సరిచేశారు.ఈ సందర్భంగా భద్రాచలం డిఈ కే.జీవన్ కుమార్ విద్యుత్ వినియోగదారులకు పలు సూచనలు చేశారు.నాణ్యమైన వైర్లు, స్విచ్‌లు వాడాలని సూచించారు. ఇంటికి నాణ్యమైన సర్వీస్ వైరు, డీపీ మెయిన్ స్విచ్ ఫ్యూజ్ ఏర్పాటు చేయాలన్నారు.విద్యుత్ ఫిర్యాదులుంటే టోల్‌ఫ్రీ నెంబర్ 1912కు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏడిఈ లక్ష్మీ నరసింహారావు,సోంపల్లి సర్పంచ్ తాటి లక్ష్మి ,లైన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, లైన్మెన్ జగన్ మోహన్ రెడ్డి, పండగ చెన్నం,తాటి వీరాంజనేయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీసాయినాథుని మందిరాలలో ప్రత్యేక పూజలు

- అభిషేకాలు, అన్నదానాలలో భారీగా పాల్గొన్న భక్తులు



**అశ్వారావుపేట, జనవరి 08, ప్రజాజ్యోతి:** మండలంలోని షిర్డీసాయి బాబా మందిరాలలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వినాయక పురం గ్రామంలో ఉన్న షిర్డీసాయి బాబా మందిరంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావు పేటలోని జంగారెడ్డిగూడెంరోడ్డులో ఉన్న శ్రీ జ్ఞానసాయి బాబా మందిరంలో కొలువుదీరిన సాయినాథునికి మందిర అర్చకులు శుభం దీక్షిత్ ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటలకు బాబా మేలుకొలుపుతో ప్రారంభమైన పూజలు 5గంటల 15 నిమిషాలకు కాకడహారతి 6 గంటలకు బాబాకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో అలంకరించారు. ప్రత్యేకపూజలు, అష్టోత్తరం జరిపి భక్తులకు దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్నహారతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7 గంటలకు పల్లకి సేవ చేసి, 8:30గంటలకు బాబాపవళింపు సేవను (శేజ్ హారతి) కొనసాగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవ సమితి సభ్యులు పంబి హరిబాబు,మంగదొడ్డి మురళీ కృష్ణ, పృథ్వీ, రమాదేవి, స్వప్న, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# అబ్బుగూడెంలో ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన సమావేశం

- గ్రామ ప్రజలకు ఆరోగ్య నియమాలపై విస్తృత సూచనలు

**అన్నపురెడ్డిపల్లి, జనవరి 08 (ప్రజా జ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల అబ్బుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రంలో గ్రామ సర్పంచ్ కురం రాము అధ్యక్షతన, ఏఎన్ఎం తేజావత్ సుశీల ఆధ్వర్యంలో గ్రామ ఆరోగ్యం, పరిశుభ్రత మరియు పోషకాహార కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత పాటింపు, పారిశుధ్య చర్యలు, పోషకాహారంపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలు పరిశుభ్రతను దైనందిన జీవితంలో పాటించాలని ఏఎన్ఎం తేజావత్ సుశీల వివరించారు.గ్రామ అభివృద్ధికి ఆరోగ్యం, పరిశుభ్రత పునాది అని పేర్కొంటూ ప్రజల సహకారం అవసరమని గ్రామ సర్పంచ్ కురం రాము తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద కొత్తూరు వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్రీ వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, గ్రామపంచాయతీ సభ్యులు, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**టేకులపల్లి,జనవరి08,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం ఒడ్డుగూడెం గ్రామం సమీపంలో బైకు వేగాన్ని అదుపు చేయలేక గుంతలో పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం బూడిదగడ్డ గ్రామానికి చెందిన గొగ్గల రాజు (29) టేకులపల్లి మండలం బర్లగూడెం గ్రామంలోని అత్తగారింటికి వెళ్లి వ స్తుండగా ఒడ్డుగూడెం గ్రామం వద్ద ద్విచక్ర వాహనాన్ని అదుపు చేయలేక గోతి లో పడి మృతి చెందాడని తెలిపారు. మృతుడి భార్య గొగ్గల రేష్మ ఫిర్యాదు మేరకు బోడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాజు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఇరవెండిలో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం




**బూర్గంపహడ్ ,జనవరి 8, (ప్రజా జ్యోతి ):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని ప్రతి గ్రామంలో వ్యవసాయపరంగా రైతుల సమస్యలు, గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యల మీద సమీక్ష చేసి విద్యుత్ శాఖ నుండి త్వరితగతిన చేయగలిగిన పనులు చేస్తూ మిగతావి ప్రతిపాదనలు చేసి స్వచ్ఛమైన విద్యుత్ అందించడానికి ప్రతి వారంలో మూడు రోజులు అనగా మంగళవారము,గురువారము,శనివారం గ్రామాల వారీగా విడతల వారీగా ప్రజాబాట కార్యక్రమం నిర్వహించబడుతుందని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండి బాబురావు,ఉప సర్పంచ్ మహంకాళి రామారావు, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీ,వ్యవసాయ రైతులు, గృహ వినియోగదారులు, విద్యుత్ శాఖ సిబ్బంది ఏడి నరసింహ రావు, ఏఈ ఉపేందర్, లైన్మెన్ అసిస్టెంట్ లైన్మెన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆసుపత్రులలో స్పెషలిస్టుల నియామకానికి ఇంటర్వ్యూలు

- పెద్ద సంఖ్యలో హాజరైన అభ్యర్థులు
- వైద్య నిపుణుల నియామకం కోసం ఇంటర్వ్యూలు





**కొత్తగూడెం సింగరేణి, జనవరి 8 ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులలో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకం కోసం యాజమాన్యం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురు, శుక్రవారాల్లో డైరెక్టర్ పర్సనల్ శ్రీ గౌతమ్ పొట్రు సారథ్యంలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. గురువారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు పెద్ద ఎత్తున అభ్యర్థులు హాజరయ్యారు. కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు ఉత్తమ వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో సింగరేణి యాజమాన్యం అన్ని ఆసుపత్రుల్లో ఉన్న ఖాళీలను గుర్తించి వీటి భర్తీ కోసం ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. గురువారం జనరల్ సర్జన్ 4 పోస్టులు, గైనకాలజిస్ట్ 7 పోస్టులు, పిడియాట్రీషియన్ 4, చెస్ట్ ఫిజీషియన్ 3 పోస్టులు, ఈ ఎన్ టి సర్జన్ 2 పోస్టులకు ఇంటర్వ్యూలు జరిపారు. ఈ పోస్టులకు 74 మంది అభ్యర్థులు హాజరయ్యారు. శుక్రవారం మరో నాలుగు విభాగాలలో అనస్థీటిస్ట్-7, పాథాలజిస్ట్-1, హెల్త్ ఆఫీసర్-3, సైకియాట్రిస్ట్-1 పోస్టులకు ఇంటర్వ్యూలు జరపనున్నారు. సీనియర్ ప్రభుత్వ వైద్య నిపుణుల బృందం ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జి.ఎం పర్సనల్ ఈఈ, రిక్రూట్మెంట్ సెల్ మురళీధర్ రావు, సీఎంవో కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్ సునీల తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ తడకలపూడిలో నూతన ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభం



**టేకులపల్లి,జనవరి 08,ప్రజా జ్యోతి:** మండలంలోని స్టేషన్ తడికలపూడి గ్రామం లోగల పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ స్కూల్ ను తార్య తండా పంచాయతీ సర్పంచ్ తేజావత్ అను, కాంప్లెక్స్ హెచ్ఎం ధరావత్ రాంచందర్ సింగ్ గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ హచ్చులాల్, ఉపాధ్యాయుడు వి. రవి, సుజాత, పంచాయతి కార్యదర్శి ధరావత్ అజయ్, ఉప సర్పంచ్ తేజవత్ సుమన్, వార్డు మెంబర్స్ లకావత్ రమేశ్, మూడ్ నరేష్,మూతి కల్పన,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లకావత్ లక్ష్మీ,ప్రీ ప్రైమరి పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది.గ్రామ పెద్దలు, పిల్లల తల్లితండ్రులు పాల్గోన్నారు.

## మద్యం మత్తులో యువత

- లింగాపురం పంచాయతీ పరిధిలో మద్యానికి చెక్...!
- లింగాపురం సర్పంచ్ గుగులోతు మంగ
- ఉపసర్పంచ్ తడికల నరేష్





**చర్ల, జనవరి 08 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం లింగాపురం పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు మెంబర్ల సమావేశాన్ని నిర్వహించారు .ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ లింగాపురం పంచాయతీ పరిధిలో యువత మత్తుకు బానిసై మద్యానికి అలవాటు పడి చెడిపోతున్నారని వా రి వల్ల కుటుంబ సభ్యులు వారి తల్లిదండ్రులు నానా రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని మద్యం మత్తులో విచక్షణారహితంగా ప్రవర్తించే తీరు వారి కుటుంబ సభ్యులలో తీవ్ర ఆందోళనకు మనోవేదనకు గురి చేస్తున్నదని అ న్నారు .మద్యానికి అలవాటు పడిన యువత తాను మానసికంగా ఇబ్బందుల కు గురవుతూ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటూ మృత్యువాత పడుతున్నారని అ న్నారు . మద్యానికి అలవాటు పడిన వారి వల్ల కుటుంబాలకి ఇబ్బందులు కలి గే పరిస్థితులు ఉన్నాయని కిరాణా షాపుల్లో మద్యం అమ్మకాలతో యువత మ త్తుతో చిత్తవుతున్నదని వీటిని దృష్టిలో ఉంచుకొని లింగాపురం పంచాయతీ పరిధిలో మద్యం అమ్మకాలకు చెక్ పెట్టే దిశగా తీర్మానం చేసినట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా లింగాపురం పంచాయతీ పరిధిలో ఎవరైనా మద్యం అమ్మినట్లయితే జరిమానా విధించబడుతుందని అన్నా రు.ఈ సమావేశంలో లింగాపురం సర్పంచ్ గుగులోతు మంగ ,ఉప సర్పంచ్ తడికల నరేష్ , పుణ్యం మహాలక్ష్మి, పూజారి దివ్య, వరలక్ష్మి, గొప్ప లీల, మోడీ ఎం లావణ్య, దేవరకొండ సాయికుమార్ ,తోటపల్లి పార్వతి పాల్గొన్నారు .

## 69వ SGF అండర్–17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలు

- రెండో రోజు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్ లు





**పినపాక,జనవరి 08(ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ (SGF) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ అండర్–17 బాలుర జాతీయ కబడ్డీ పోటీల్లో భాగంగా గురువారం జరిగిన రెండో రోజు మ్యాచ్ లు ఉత్కంఠభరితంగా సాగి క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయి విద్యా సంస్థల జట్లు అత్యంత పోటీతత్వంతో తలపడుతూ విజయం కోసం హోరాహోరీగా పోరాడాయి.ఉదయం సెషన్ లో మధ్యప్రదేశ్ 50–40తో పంజాబ్ పై, విద్యాభారతి 55–40తో కేవీఎస్ పై, ఒడిశా 52–43తో చండీగఢ్ పై గెలుపు సాధించాయి. ఆంధ్రప్రదేశ్ 70–43తో త్రిపురపై ఘన విజయం సాధించగా, పుదుచ్చేరి 60–46 తో సీఐఎస్ సీఈను మట్టికరిపించింది. తెలంగాణ జట్టు 46–40తో తమిళనాడుపై విజయం సాధించగా, కర్ణాటక 40–35తో ఢిల్లీని, మహారాష్ట్ర 41–34తో హిమాచల్ ప్రదేశ్ ను ఓడించాయి. రాజస్థాన్ జట్టు 34–22 తేడాతో ఉత్తరాఖండ్ పై గెలుపొందింది. మధ్యాహ్నం సెషన్ లో హర్యానా 71–25తో కేవీఎస్ పై ఆధిపత్యం చూపింది. మధ్యప్రదేశ్ 52–35తో ఎన్వీఎస్ ను, మణిపూర్ 49–34తో జార్ఖండ్ ను, సీబీఎస్ ఈ 39–35తో పశ్చిమ బెంగాల్ ను ఓడించాయి. గుజరా త్ 38–32తో జమ్మూ & కాశ్మీర్ పై, కేరళ 39–35తో సీబీఎస్ ఈ వెల్ఫేర్ పై గెలుపొందాయి. ఉత్తరప్రదేశ్ 34–32తో ఛత్తీస్ గఢ్ పై విజయం సాధించగా,విద్యాభారతి 49–38తో అస్సాం,పంజాబ్ 59–34తో ఎన్వీఎస్ పై ఘన విజయాలు సాధించాయి. రెండో రోజు మ్యాచ్ లలో ఆటగాళ్లు ప్రదర్శించిన శక్తి, నైపు ణ్యం, వ్యూహాత్మక ఆటతీరు ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. నిర్వాహకులు తెలిపారు, రాబోయే రోజుల్లో పోటీలు మరింత ఉత్కంఠభరితంగా కొనసాగనున్నాయి.



## కుటుంబ కలహాల నేపథ్యంలో మహిళ ఆత్మహత్య

- దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**దమ్మపేట,జనవరి.08,(ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండలం, మొద్దులగూడెం గ్రామానికి చెందిన మిద్దె వెంకటలక్ష్మి (28 సంవత్సరాలు ) కుటుంబ కలహాల నేపథ్యంలో క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. ఈరోజు మధ్యాహ్నం సుమారు 1.00 గంటల సమయంలో ఆమె నివాసం ఉన్న ఇంటి వెనుక భాగంలో చెక్కదూలానికి చున్నిసహాయంతో ఉరి వేసుకుని మృతి చెందినట్లు దమ్మపేట పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై మృతురాలి తల్లి మల్లాది శాంతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సాయి కిశోర్ రెడ్డి వెల్లడించారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు






**చర్ల, జనవరి 08((ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసారు . ఈ సందర్భంగా డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ పేదలు పెళ్లి చేసుకునే సందర్భంలో అనేక ఇబ్బందులకు గురి అవుతారని వారికి ఆసరాగా ఉండేందుకు ప్రవేశపెట్టిన పథకమే కళ్యాణ లక్ష్మి పథకం అని ఈ కళ్యాణ లక్ష్మి పథకం ఈసారి సంక్రాంతికి ముందే లబ్ధిదారుల అందరికి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు 29 మందికి చెక్కుల పంపిణీని చేసారు . ప్రజల సంక్షేమాన్ని కోరుకునేది కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు పడుతున్నా సంక్షేమ పథకాలను ఏ ఒక్కటి విస్మరించకుండా పేద ప్రజల అభివృద్ధి కొరకై నిరంతరం పాటుపడుతున్నదని అన్నారు .సాగునీరు త్రాగునీరుకై ఈ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని చర్ల మండలంలో తాలి పేరు ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ చేపట్టి 20 గ్రామాల గిరిజన ప్రజలకు సాగు కు నీరు అందించే దిశగా ప్రయత్నాలు చేస్తుందని ఇదే విషయాన్ని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళామని వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మొదటి విడతలో 4500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని ఏప్రిల్ నెల నుండి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభం అవుతాయని రెండో విడత, మూడో విడతలో అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణానికి 10 కోట్లు మంజూరు అయ్యాయని త్వరలోనే శంకుస్థాపన నిర్వహించి నూతన భవన నిర్మాణాన్ని ప్రారంభిస్తామని అన్నారు .చర్ల మండలంలోని సి హెచ్ సి లోని వైద్యులు చేస్తున్న సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమం లో చర్ల పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జున్ రావు , మండల వ్యవసాయ అధికారి ఏ లావణ్య ,మండల తాసిల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు లంక రాజు, చీమలమర్రి మురళి , బం డి వేణు, మాజీ పీ ఏ సి ఎస్ చైర్మన్ పరుచూరి రవి తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటకత్తితో యువకుడు హల్ చల్





**టేకులపల్లి,జనవరి08,ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని దాస్తాండ గ్రామపంచాయతీ సింగ్యా తండా గ్రామంలో కోట కత్తితో బోడ వెంకన్న హల్ చల్ చేసిన ఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజులుగా బోడ గన్నకు బోడ వెంకన్నకు భూమి విషయంలో తగాదాలు జరుగుతుండగా గురువారం జనవరి 08వ తేదిన బోడ గన్న ఇంట్లో ఎవరు లేని సమయంలో అక్రమంగా బోడా వెంకన్న ప్రవేశించి బూతులు తిడుతూ, రజతాను ఇంట్లోంచి బయటికి వెళ్లిపోవాలంటూ, చేతికి అందిన వస్తువులను ధ్వంసం చేసుకుంటూ, వాషింగ్ మిషన్, చైర్లు,మూడు ద్విచక్ర వాహనాలను వాహనాలను ధ్వంసం చేసి చుట్టుపక్కల ప్రజలను భయభ్రాంతులకు, చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఏమి చేయలేక పోలీస్ హెల్ప్ లైన్ అయినా 100 డయల్ చేసి టేకులపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న టేకులపల్లి ఎస్ఐ అలకుంట రాజేందర్ ఘటన స్థలానికి చేరుకొని నిందితుడు అయిన బోడ వెంకన్న అదుపులోకి తీసుకున్నారు. టేకులపల్లి పోలీస్ స్టేషన్లో నిందితుడైన బోడ వెంకన్న పై బోడ రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. పోలీసులొచ్చి నిందితుని అదుపులోకి తీసుకోవడం వల్ల చుట్టుపక్కల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## నలుగురు వేటగాళ్ల అరెస్టు

- వన్యప్రాణుల వేటపై కఠిన చర్యలు.... రేంజర్ రవికిరణ్

**ములకలపల్లి, జనవరి 08, ప్రజాజ్యోతి:** కొండగొర్రెను వేటాడి మాంసాన్ని విక్రయించేందుకు ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను బుధవారం అటవీ శాఖ అధికారులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. స్థానిక రేంజర్ రవికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం, మండల కేంద్రంలోని విజయపురి కాలనీలోని ఓ ఇంటి వద్ద వన్యప్రాణుల మాంసం విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో అటవీ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించా రు. ఈ క్రమంలో ఓ ఇంటి వద్ద కొండగొర్రె మాంసాన్ని విక్రయించేందుకు సి ద్ధంచేస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనుంచి కొండగొర్రె మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు సమీప అటవీ ప్రాంతంలో ఉచ్చుల సహాయంతో కొండగొర్రెను వేటాడి చంపినట్లు ఒప్పుకున్నారని రేంజర్ తెలిపారు. నిందితులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వన్యప్రాణులను వేటాడే వారిపై కఠిన చర్యలు తప్పవని రేంజర్ రవికిరణ్ హెచ్చరించారు.



## అటవీశాఖ తనిఖీలు చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

- రేగళ్ల రేంజ్ ఎఫ్ఆర్ఓ.. జస్వంత్ ప్రసాద్



**ఆళ్ళపల్లి,జనవరి8.ప్రజాజ్యోతి:**మకరం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గాలిపటాల తయారీలో నిషేధిత చైనా మాంజా (నైలాన్ దారం) వినియోగంపై అటవీశాఖ అధికారులు నిఘా పెంచారు. ఈరోజు (గురువారం) రేగళ్ల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ ఆర్ ఓ) జస్వంత్ ప్రసాద్ ఆధ్వర్యంలో, రేగళ్ల రేంజ్ సిబ్బందితో కలిసి మర్కోడు గ్రామంలోని పలు దుకాణాల్లో విస్తృత తనిఖీలు (సెర్చింగ్) నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా దుకాణదారులకు మరియు స్థానిక ప్రజలకు చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాల గురించి అధికారులు అవగాహన కల్పించారు. చైనా మాంజా పక్షులకు, జంతువులకు మరియు వాహనదారుల ప్రాణాలకు అత్యంత ప్రమాదకరమని వారు పేర్కొన్నారు.చట్టపరమైన చర్యలు: ప్రభుత్వ నిబంధనల ప్రకారం చైనా మాంజాను విక్రయించినా లేదా వాడినా చట్టరీత్యా కఠినమైన శిక్షలు పడతాయని అధికారులు హెచ్చరించారు.ఎవరైనా నిషేధిత మాంజాను విక్రయిస్తున్నట్లు లేదా ఉపయోగిస్తున్నట్లు తెలిస్తే వెంటనే కింది నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. 9700235912...96529151

## అన్నపురెడ్డిపల్లి మండల దశాబ్ది ఉత్సవాలు

- ఎమ్మెస్సార్ యూత్ ఆధ్వర్యంలో జనవరి 11 నుంచి 13 వరకు సంక్రాంతి సంబురాలు
- ఖమ్మం – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులకు మంచి అవకాశం



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 08, ప్రజా జ్యోతి:**అన్నపురెడ్డిపల్లి మండల దశాబ్ది ఉత్సవాలు, సంక్రాంతి సంబురాల సందర్భంగా ఎమ్మెస్సార్ యూత్ ఆధ్వర్యంలో హరిహర ఫౌండేషన్, శ్రీ అంకమ్మ తల్లి ఆలయ కమిటీ వారి సహకారంతో మండల, జిల్లా స్థాయిల్లో క్రీడా, సాహిత్య, సాంస్కృతిక పోటీలను అంకమ్మ తల్లి గుడి ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఉమ్మడి ఖమ్మం – భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెం దిన క్రీడాకారుల కోసం జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నారు. రూ.1,000/– ఎంట్రీ ఫీజుతో జట్లు నమోదు చేసుకోవచ్చని, 2026 జనవరి 09లోపు నమోదు పూర్తి చేయాలని తెలిపారు. బహుమతులుగా మొదటి రూ.25,000/–, రెండవ రూ.20,000/–, మూడవ రూ. 15,000/–, నాల్గో రూ.10,000/–, ఐదవ రూ.5,116/– అందజేస్తారు. **మండల స్థాయి విద్యార్థుల వ్యాస రచన** – వక్తృత్వ పోటీలు 2026 జనవరి 13న ఉదయం 9 గంటలకు మండల స్థాయి విద్యార్థుల కోసం వ్యాస రచన పోటీలు నిర్వహించనున్నారు. వ్యాస అంశంగా మాదక ద్రవ్యాల వినియోగం – దుష్పరిణామాలు (నష్టాలు)ను ఎంపిక చేశారు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు ప్రగతి పథంలో అన్నపురెడ్డిపల్లి అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి రూ.5,016/–, రెండవ రూ.3,016/–, మూడవ రూ.2,016/–, నాల్గో రూ.1,016/– బహుమతులు అందజేస్తారు. **మండల స్థాయి మహిళల ముగ్గుల పోటీలు..** 2026 జనవరి 14న ఉదయం 9 గంటలకు అన్నపురెడ్డిపల్లి మండలంలోని 10 పంచాయతీలకు చెందిన మహిళలకు మాత్రమే ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు మారగాని శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీలు అంకమ్మ తల్లి గుడి ప్రాంగణంలో జరుగుతాయని చెప్పారు. బహుమతులుగా మొదటి రూ.10,016/–, రెండవ రూ.7,016/–, మూడవ రూ.5,016/–, నాల్గో రూ.3,016/–, ఐదో రూ.2,016/–, ఆరో రూ.1,016/–, ఏడో రూ.516/– అందజేస్తారు. **మహిళల భక్తి పాటల పోటీలు**..అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు మండలంలోని మహిళల కోసం భక్తి పాటల (భక్తి గీతాలు మాత్రమే) పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి రూ.5,016/–, రెండవ రూ.3,016/–, మూడవ రూ.2,016/–, నాల్గో రూ.1,016/– బహుమతులు అందజేస్తారు.వివరాలు, నమోదు కోసం సంప్రదించవలసిన నెంబర్లు: 8074875620, 7287990457, 7732083048, 7661884807

## రహదారి భద్రత... మనందరి బాధ్యత

- ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు: ఎస్ఐ మధుప్రసాద్



**ములకలపల్లి, జనవరి 08, ప్రజా జ్యోతి :** ప్రతి ఒక్కరు బాధ్యతగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ములకలపల్లి ఎస్సై మధుప్రసాద్ తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో బుధవారం ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై, అలాగే మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ వాహనదారులు మోటారు వాహన చట్టాన్ని అనుసరించి వాహనాలు నడిపి రోడ్డు భద్రతకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.

## ట్రాక్టర్ పల్టీ కొట్టి యువకుడి మృతి



**ములకలపల్లి, జనవరి 08, ప్రజాజ్యోతి:** మండలంలోని రింగిరెడ్డిపల్లి శివారులో బుధవారం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. స్థానిక ఎస్సై మధుప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం, అశ్వారావుపేట మండలం నారంవారి గూడెం గ్రామానికి చెందిన సిద్దేల వంశీ (23) ములకలపల్లి నుంచి వెంకటాపురం వైపు ట్రాక్టర్‌పై వెళ్తున్నాడు. రింగిరెడ్డిపల్లి శివారులో ట్రాక్టర్ అదుపుతప్పి పల్టీ కొట్టింది. డ్రైవర్ పక్కన కూర్చున్న వంశీపై ట్రాక్టర్ పడటంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వంశీని చికిత్స నిమిత్తం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడి భార్య గీతాంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

- సర్పంచ్ వినోద్ ను సన్మానించిన డ్వాక్రా మహిళలు




**ములకలపల్లి, జనవరి 08, ప్రజాజ్యోతి:** మండలంలోని జగన్నాధపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా స్థానిక సర్పంచ్ కుంజా వినోద్ హాజరై ఆయన చేతుల మీదుగా డ్వాక్రా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం డ్వాక్రా మహిళలు సర్పంచ్ వినోద్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మాధవి, కాంగ్రేస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పామర్తి కృష్ణ,గాదెగోని జగదీష్, కొవ్వకుల గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## టాక్టర్లకు రేడియం స్టిక్కరింగ్

- కొత్తగూడెం వన్ టౌన్, త్రీ టౌన్ సిఐల ఆధ్వర్యంలో కార్యక్రమం



**కొత్తగూడెం, జనవరి 8(ప్రజా జ్యోతి ):** జాతీయ భద్రత మాసోత్సవాలు పురస్కరించుకొని కొత్తగూడెం వన్ టౌన్, త్రీ టౌన్ సిఐలు కరుణాకర్, శివ ప్రసాద్ ఆధ్వర్యంలో వారి పరిధిలోని టాక్టర్లకు రేడియం స్టిక్కరింగ్ వేయించారు. ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ..రాత్రి సమయంలో ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వారి వాహనాలకు రేడియం వేయించుకోవడం వల్ల ప్రమాదాలు నివారించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన, అధిక లోడుతో వెళ్తున్న వాహనాలన యజమానులపై చర్యలు తీసుకుంటామా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఎంకే బేగ్, విజయ కుమారి, సిబ్బంది బాబురావు, విజయ్, రాజు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిపిఐదే గెలుపు : కూనంనేని

- పొత్తులులేకున్నా ఒంటరి పోరుకైనా సిద్దమే
- పాతికెళ్ల నిరీక్షణ పాల్వంచకు ఎన్నికలనిర్వహణకు చేసిన కృషి ఫలించింది
- రాజకీయ ఓనమాలు తెలియని వ్యక్తుల విమర్శలు అర్థరహితం
- కార్పొరేషన్ ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే పునరావృతం
- సిపిఐ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పని చేయాలి





**కొత్తగూడెం, జనవరి 8(ప్రజాజ్యోతి) :**ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిపిఐదే గెలుపు అని, ఎవరు ఎన్ని జిమ్ముక్కులు చేసినా, ఎత్తుగడలు వేసినా. నోర్లు పారేసుకున్నా ఎర్రజెండా రెపరెపలను నిలువరించడం ఎవరి తరం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల సమర భేరి సభ సిపిఐ కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కూనంనేని మాట్లాడారు. త్వరలో కార్పోరేషన్ ఎన్నికలు జరగనున్నాయని, త్వరలో నోటిఫికేషన్ విడుదల కానుందని చెప్పారు. కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలని చెప్పారు. 60 డివిజన్లలో పోటీ చేసేందుకు సిపిఐ అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని, పొత్తులతో కలిసి వచ్చే వారిని స్వాగతిస్తామని, లేదంటే పంచాయితీ ఎన్నికల్లో మాదిరిగానే ఒంటరి పోరుకైనా సిద్దమే అని చెప్పారు. సిపిఐది ఏముంది అంటూ కొందరు విమర్శలకు దిగుతున్నారని, ఇలాంటి విమర్శలు మానుకోవాలని చెప్పారు. ఎవరి సత్తా వారికి ఉంటుందని, మా సత్తా ఎంటో పంచాయితీ ఎన్నికల్లో చూపించామని చెప్పుకొచ్చారు. గడిచిన స్థానిక ఎన్నికల్లో మేజర్ గ్రామ పంచాయితీ లను సిపిఐ కైవసం చేసుకుందని, అవాకులు చెవాకులు పేలే వారికి ఇది గుణపాఠం కాదా అన్నారు. కార్పోరేషన్ ఏర్పాటు కోసం ప్రభుత్వాన్ని ఒప్పించామని, ఆ నాటి నుండి నేటి వరకు కోట్లాది రూపాయ నిధుల తీసుకొచ్చి అభివృద్ధికి పాటుపడుతన్నామని అన్నారు. గత 20 నం.లుగా మున్సిపల్ ఎన్నికలు జరగకుండా కొందరు రాజకీయ నాయకులు అడ్డుకున్నారని, వారి స్వలాభం కోసం ఈ ప్రాంత ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, అభివృద్ధిని అడ్డుకున్నారని మండిపడ్డారు. కుప్పిగంతులు ఎంతో కాలం సాగవని, అన్ని రోజులూ ఒకేలా ఉండావని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమానికి తొలినాళ్ల నుండి సిపిఐ కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారానికి పదవులున్నా లేకున్నా కృషి చేశామని, ఇప్పుడు ఎంఎల్ఎ గా నియోజకర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అరాచక పాలన సాగిన రోజుల నుండి ప్రజలకు విముక్తి కలిగిందని, ప్రజలు ప్రశాంతతను కోరుకుంటున్నారని, ధౌర్జన్యాలు, దోపిడీలు, కబ్జాలు లేని జనరంజక పాలన ప్రస్తుతం ఇక్కడ సాగుతోందని చెప్పారు. ప్రశాంతతకు మారుపేరుగా మారిన ఈ ప్రాంతంలో గందరగోళం సృష్టించాలని ఎవరి ప్రయత్నించినా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పనిచేయాలని, అత్యధిక స్థానాలన కైవసం చేసుకునేందుకు పాటుపడాలని సూచించారు. ఇందు కోసం ఇప్పటి నుండే ప్రణాళికలు రచించి డివిజన్లలో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథం, వి పూర్ణచంద్రరావు, సలిగంటి శ్రీనివాస్, కందుల భాస్కర్, రాహుల్, ఫహీం, జిల్లా సమితి సభ్యులు, డివిజన్ల కార్యదర్శులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కప్-2025-26 టోర్చ్ ర్యాలీ ప్రారంభం




**ఆళ్ళపల్లి. జనవరి8. ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ముఖ్యమంత్రి కప్ 2025-26' రెండో ఎడిషన్ కార్యక్రమాలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి.దీనిలో భాగంగా (గురువారం )మర్కోడు లో టోర్చ్ ర్యాలీ (మంటల ప్రదర్శన) నిర్వహించారు. "గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయికి – ఛాంపియన్లను తీర్చిదిద్దడం" అనే నినాదంతో సాగుతున్న ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్. రమాదేవి. ఉపసర్పంచ్ సతీష్.సీనియర్ నాయకులు కార్యదర్శులు. ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు. క్రీడాకారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడల పట్ల అవగాహన కల్పిస్తూ జ్యోతిని వెలిగించి ర్యాలీని ముందుకు తీసుకెళ్లారు.

## 28న ఏజెన్సీ దళిత ర్యాలీ

- దళిత హక్కుల సాధనే ప్రధాన లక్ష్యం
- చదలవాడ సూరి

**కొత్తగూడెం, జనవరి 8(ప్రజాజ్యోతి ):** ఏజెన్సీ ప్రాంతంలో షెడ్యూల్ క్యాస్ట్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలనే డిమాండ్ తో ఈనెల 28న కొత్తగూడెం కేంద్రంలో ర్యాలీ నిర్వహించబోతున్నామని దళిత ఏజెన్సీ హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చదలవాడ సూరి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో ఉమ్మడి నాలుగు జిల్లాలలో ప్రధానంగా భద్రాద్రి జిల్లాలో ఏజెన్సీ పేరుతో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో అవకాశం లేకుండా ఉన్నదని అన్నారు, ఈ ప్రాంతాలలోనే పుట్టి జీవనాన్ని కొనసాగిస్తున్న దళితులకు ఒక న్యాయం మరొకరికి ఇంకో న్యాయమా అని ప్రశ్నించారు, ఏజెన్సీ ప్రాంతాలలో దళితులు చాలా వెనుకబాటులోనే ఉన్నారని వారు అభ్యున్నతి లోకి వచ్చి అన్ని రంగాలలో రాణించాలి అంటే ఏజెన్సీలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని , మొన్న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎస్సీలకు తీవ్ర అన్యాయం జరిగిందని రాబోవు కార్పొరేషన్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో ఎస్సీలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గతంలో రాజ్యాంగం ద్వారా ఏజెన్సీలో కూడా దళితులకు సమాన హక్కు ఉండేదని అది కొంతమంది కుట్ర దారుల వలన నిర్వీర్యం అయిందని పేర్కొన్నారు, తమ హక్కుల సాధన కోసం భద్రాద్రి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు, జిల్లాలో ఉన్న ఏజెన్సీ ప్రాంత దళిత ప్రజానికం భారీగా ఈ ర్యాలీకి తరలిరావాలని పిలుపునిచ్చారు.



## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

- ప్రతి మహిళకు చీరలు అందేలా చూడాలి : సర్పంచ్ కొర్సా ఆదిలక్ష్మి



**ములకలపల్లి, జనవరి 08, ప్రజాజ్యోతి:** మండలంలోని మూకమామిడి గ్రామ పంచాయతీ లో మల్లికా,సిరివెన్నెల, సాధన గ్రామ సమైక్య సంఘాల ఆధ్వర్యం లో గురువారం ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె చేతుల మీదుగా డ్వాక్రా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా చీర ప్రతి మహిళకు అందేలా పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని, డ్వాక్రా గ్రూపులకు సంబంధం లేకుండా ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీర పంపిణీ చేపట్టాలని గ్రామ దీపిక లకు పంపిణీ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో వివోఏలు సోయం కృష్ణకుమారి, తోట అరుణ కుమారి, కీసరీ సుజాత,కోర్సా లక్మి, మడకం సుబ్బలక్ష్మి, డ్వాక్రా గ్రూపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.